# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం, మే 7 2025 www.prajajyothinews.com పేజీలు :10



# రైతులు పండించిన..
# ప్రతి గింజను కొంటాం

**వారం రోజుల్లో జిల్లాలో ధాన్యం కొనుగోలును పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నం**
**కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుకూలంగా ఉంటే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపాలి**
**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**
**గుర్రంపోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ**

**నల్గొండ మే 06(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. రబీ ధాన్యం కొనుగోలు లో భాగంగా ఇప్పటివరకు నల్గొండ జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, నిజామాబాద్ తర్వాత అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేసిన జిల్లాలలో నల్గొండ రెండవదని తెలిపారు. వర్షం వచ్చినప్పటికి రైతులు ఎలాంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, వారం రోజుల్లో జిల్లాలో ధాన్యం కొనుగోలును పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, గుర్రంపోడు మండలం కొప్పోలు, గుర్రంపోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ లారీల సమస్య ఉత్పన్నమైందని తెలుసుకొని తక్షణమే ఈ రెండు కేంద్రాలకు వెళ్లి సమస్య పై అక్కడి రైతులు, స్థానికులతో మాట్లాడారు. లారీల సమస్య లేకుండా లారీలను

# ప్రజలకు మనం సేవకుడు లా ఉండాలి

## - ఎమ్మెల్యే వేముల వీరేశం

- లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,
- సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ
- మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన బిఆర్ఎస్




## బీభత్సం సృష్టించిన ఈదురుగాల్లు
# వడగండ్ల వాన



**చండూర్ మే 6 ( ప్రజా జ్యోతి ):** నల్గొండ జిల్లా చండూరు మండలంతోపాటు మునుగోడు నియోజకవర్గం పరిధిలో ఉదయం నుండి ఎండ, వేడిగాలులతో అల్లాడిన ప్రజలు సాయంత్రం సమయానికి వాతావరణం మొత్తం చల్లబడి నియోజకవర్గంలో అక్కడక్కడ ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. మరి కూడా మండలం లెంకలపల్లి గ్రామంలో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఐకెపి కేంద్రాలలో ఉన్న ధాన్యా రాశులు తడిసి ముద్దయిన, ఈదురు గాలులతో అక్కడక్కడ చెట్లు కొమ్మలు విరిగిపడినవి. ఎండ, వేడిమి కి అల్లరిన ప్రజలకు చల్లటి

## మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తప్పవు



## రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై మండల స్థాయి బ్యాంకర్ల సమావేశాలు నిర్వహణ

**భువనగిరి,కలెక్టరేట్ మే 6(ప్రజాజ్యోతి)** రాజీవ్ యువ వికాసం పథకం అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక మరియు బ్యాంకు,లింకేజ్ ప్రక్రియలను సమీక్షించేందుకు జిల్లాలోని వివిధ మండలాలలో మండల స్థాయి బ్యాంకర్ల సమితి



## పాతికేళ్ల తరువాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**హాలియా,మే6(ప్రజా జ్యోతి)** మున్సిపాలిటీలోని నిర్మల ఉన్నత పాఠశాలలో 2000 -2001 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాతికేళ్ల తరువాత ఆత్మీయ సమ్మేళనం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను పాద పూజ చేసి పుష్పగుచ్చాలు అందజేస్తూ వేదిక పైకి సగౌరవంగా తీసుకెళ్లి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. 25 సంవత్సరాల తర్వాత విద్యార్థులందరూ ఒకచోట కలవడంతో ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ అలనాటి అల్లరి రోజులను గుర్తు చేసుకుంటూ బాల్య స్మృతులను నెమరు వేసుకున్నారు. పాఠశాల ప్రాంగణమంతా తిరిగి చూసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. తమ కళ్ళముందే చిన్న మొక్కలుగా ఉన్న విద్యార్థులు పెరిగి పెద్దయి వృక్షాలుగా ఇలా ముందట కనిపిస్తుంటే మనసంత ఆనందంతో నిండిపోయిందని గురువులంతా ముక్తకంఠంతో హర్షం వ్యక్తపరిచారు. మా విద్యార్థులు ఏ స్థానంలో ఉన్న ఉన్నతంగా రాణించి జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిస్టర్ విల్మా,సిస్టర్ మాణిక్యమ్మ,వి.వెంకటేశ్వర రెడ్డి, చెన్ను వెంకటేశ్వర రెడ్డి,పీఈటి డొమినిక్,సత్యనారాయణ, రాములు,సయ్యద్ ఖమ్రుద్దీన్, విజయ,జయ, విజయ జ్యోతి,లిల్లీ ఆనాటి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సయ్యద్ అమీర్ బి నుర్జాహ బేగం మృతి బాధాకరం

### తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు



**అనంతగిరి, మే 6 (ప్రజా జ్యోతి):** పేదల వైద్యుడిగా పేరొందిన ఆర్.ఎం.పి వైద్యుడు డాక్టర్ ఖాజా సతీమణి సయ్యద్ అమీర్ బి నూర్జహాబేగం మృతి చాలా బాధాకరమని తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం అనంతగిరి మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో డాక్టర్ ఖాజా నివాసానికి వెళ్లి గత రెండు నెలలుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందిన నూర్జహా బేగం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎంపీ వైద్యులు డాక్టర్ ఖాజా కుటుంబం ఆంధ్ర ప్రాంతం నుంచి ఎన్నో ఏళ్ల క్రితం అమీనాబాద్ గ్రామానికి వచ్చి స్థిరపడి ఇక్కడ కుల మతాలకు అతీతంగా పేద ప్రజలకు వైద్య సేవలు అందించారని వారి సేవలను కొనియాడారు. వారి పిల్లలను కూడా ఉన్నత స్థాయిలో తీర్చిదిద్ది అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. వారి మృతి అమీనాబాద్ గ్రామ ప్రజలకు తీరని లోటు అన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. సంతాపం తెలిపిన వారిలో తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బ్రహ్మం, జిల్లా ఉపాధ్యక్షులు సరికొండ నాగరాజు, అమీనాబాద్ గ్రామం మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, కాశి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు

### - యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మేకల పవన్

**అడ్డగూడూరు మే 06 (ప్రజా జ్యోతి)** అడ్డగూడూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అడ్డగూడూరు మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మేకల పవన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం,నేడు రాష్ట్రంలో అమలు చేస్తూ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నదని తెలిపారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి పథకాన్ని అర్హులైన పేదకలకు అందజేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుంటే అది చూసి ఓర్వలేక సోషల్ మీడియా వేదికగా కొంతమంది ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై విషం కక్కుతున్నారని మండిపడ్డారు. 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వెనుకబడ్డ తుంగతుర్తిని నేడు అభివృద్ధిలో పదంలో దూసుకెళుతుందని, ఈ సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందులు సామేల్ కి ధన్యవాదాలు తెలుపుతున్నాము అని అన్నారు. అడ్డగూడూరు మండలంలో కొంతమంది ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వాన్ని బాదునం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించాలనుకోవడం దారుణమని అన్నారు. ప్రతి పేదవాడి సొంతింటి కలను నిజం చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఎల్లప్పుడూ కూడా అండగా నిలుస్తారని, ఈ సందర్భంగా తెలియజేశారు. గత బీ ఆర్ ఎస్ హయాంలో రాబోయే రోజుల్లో ప్రతిపక్ష పార్టీ నాయకులకు ప్రజలు



మళ్ళీ ఓటు రూపంలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

# మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తప్పవు




**నడిగూడెం, మే6 ,ప్రజా జ్యోతి:** తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని,అలా ఎవరైనా ఇస్తే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్సై జి అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ వాహనాలు నడిపే పెద్దవారు కూడా నిబంధన మేరకు విధిగా వెహికల్ పత్రాలు తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై చర్యల విషయంలో ఉపేక్షించేదిలేదని తెలిపారు. అకాల వర్షాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. రైతులెవ్వరు వరి కొయ్యలకు నిప్పు పెట్టవద్దని సూచించారు. వేసవికాలంలో ఎక్కువగా దొంగలు గ్రామాల్లో సంచరిస్తూ దొంగతనాలకు పాల్పడుతున్నారని, గుర్తుతెలియని వ్యక్తులు తారాసపడినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. రైతులు బావుల వద్ద మోటర్ల విద్యుత్ వైర్లు, పైపులు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. ఈత కోసం బావులు, చెరువులు, కాలువల వద్దకు పిల్లలు వెళ్లకుండా తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**కబడ్డీ క్రీడాకారులకు దుస్తుల పంపిణీ.**

నడిగూడెంలో నిర్వహిస్తున్నసమ్మర్ కబడ్డీ శిక్షణలో శిక్షణ పొందుతున్న 30 మంది క్రీడాకారులకు గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ కీర్తిశేషులు ఎలక నారాయణరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు వెంకటరెడ్డి టీచర్ పదివేల రూపాయల విలువగల క్రీడా దుస్తులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కో చ్ పల్లపు నాగేశ్వరావు పిడిలు మేరజ్,రియాజ్ ఇంతియాజ్,ప్రదీ ప్ ఆశ కార్యకర్త సునీత, క్రీడాకారులు కరుణాకర్, సాయి, మల్లీ పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై మండల స్థాయి బ్యాంకర్ల సమావేశాలు నిర్వహణ

**భువనగిరి,కలెక్టరేట్ మే 6(ప్రజాజ్యోతి)** రాజీవ్ యువ వికాసం పథకం అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక మరియు బ్యాంకు,లింకేజ్ ప్రక్రియలను సమీక్షించేందుకు జిల్లాలోని వివిధ మండలాలలో మండల స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశాలునిర్వహించబడ్డాయి. ఈ సమావేశాల్లో పథకం జిల్లా సమన్వయకర్త శ్రీ టి. నాగిరెడ్డి గారు పథకం మార్గదర్శకాలను వివరించి, ఎంపిక ప్రక్రియలో మండల అభివృద్ధి అధికారులు (ఎంపిడి ఓ )మరియు బ్యాంక్ మేనేజర్లు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. దరఖాస్తులను పూర్తిస్థాయిలో యం.పి.డీ. ఓ.లు మరియు మున్సిపల్ కమీషనర్లు డెస్క్ వెరిఫికేషన్ పూర్తి చేసి వెంటనే సమర్పించాలని ఆయన సూచించారు.మే 10వ తేదీ నాటికి తాత్కాలిక లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ జినుకల శ్యామ్ సుందర్ బ్యాంకులు ఎంపిడి ఓ మరియు మున్సిపల్ కమిషనర్లు సమన్వయంతో పని చేసి,బ్యాంకులకు పంపిన జాబితాలను పరిశీలన చేసి, దినసరి పరిశీలన పురోగతిని ఎంపిడి ఓ ల ద్వారా ప్రధాన కార్యాలయానికి అందించాలని ఆదేశించారు. భువనగిరి




బిబినగర్,బొమ్మలరామారం పోచంపల్లి,తుర్కపల్లి,ఆలేరు మోటకొండూర్,రాజపేట, యాదగిరిగుట్ట మండలాల ఎంపీ డి ఓ లు మున్సిపల్ కమీషనర్లు,జిల్లా బీసీమరియు మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీ యాదయ్య,లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీ కె. శివరామకృష్ణ బ్రాంచ్ మేనేజర్లు,ఈ సమావే శంలో పాల్గొన్నారు.

## బీభత్సం సృష్టించిన ఈదురుగాళ్లు వడగండ్ల వాన

**చండూర్ మే 6 ( ప్రజా జ్యోతి ):** నల్గొండ జిల్లా చండూరు మండలంతోపాటు మునుగోడు నియోజకవర్గం పరిధిలో ఉదయం నుండి ఎండ, వేడిగాలులతో అల్లాడిన ప్రజలు సాయంత్రం సమయానికి వాతావరణం మొత్తం చల్లబడి నియోజకవర్గంలో అక్కడక్కడ ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. మరి కూడా మండలం లెంకలపల్లి గ్రామంలో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఐకెపి కేంద్రాలలో ఉన్న ధాన్యా రాశులు తడిసి ముద్దయిన, ఈదురు గాలులతో అక్కడక్కడ చెట్లు కొమ్మలు విరిగిపడినవి. ఎండ, వేడిమి కి అల్లరిన ప్రజలకు చల్లటి గాలి వర్షంతో కొంత ఉపశమనం కలిగింది.



# మోడీ అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

**- దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి**
**- సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనుంజయ**



**చండూరు మే 6 (ప్రజా జ్యోతి ):** బిజెపి నాయకత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం రైతాంగం పెద్ద ఎత్తున సిద్ధం కావాలని సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ పిలుపునిచ్చారు. చండూరు మండల కేంద్రంలో ఈనెల 20న దేశవ్యాప్త సమ్మె సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో చండూరు ఎంపీడీవో బి. యాదగిరి , మున్సిపల్ కమిషనర్ పుష్పలతకుకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గ హక్కులు కాలరాస్తుందని, వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందని, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి పేదల పొట్టలు కొడుతుందని వారు విమర్శించారు. ధరలు నిరుద్యోగం ఎన్నడూ లేనంతగా పెరిగి ప్రజల కొనుగోలు శక్తి తీవ్రంగా పడిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మోడీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు.దేశంలో 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ప్రజల రెక్కల కష్టంతో పెరిగి పెద్దవైన ప్రభుత్వ రంగ సంస్థలని, గనులు భూములు ఓడరేవులు సహజ వనరులన్నిటిని స్వదేశీ, విదేశీ పెట్టుబడుదారులకు కారు చౌకగా అమ్ముతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మతం పేరుతో ప్రజల మధ్య విద్వేష రాజకీయాలు చేస్తూ సమస్యలను పక్కదోవ పట్టిస్తూ కాలం గడుపుతుందని ఎద్దేవ చేశారు. ఈ విధానాలను ప్రతిఘటించడం కోసమే కార్మిక వర్గం రైతాంగం 145 కోట్ల ప్రజల ప్రయోజనాల కోసం జరుగుతున్న ఈ పోరాటంలో రైతాంగం కార్మిక వర్గం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య, మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు నల్లగంటి లింగస్వామి, బిపంగి నాగరాజు, వాటర్ మెన్ లు రామచంద్రం,రాము, రేణుక, రాములమ్మ,ముత్తమ్మ, ఎలక్ట్రీషియన్ లు నరసింహ,బిల్ కలెక్టర్లు, మున్సిపల్ కార్మికులు, మున్సిపల్ అధికారులు అరుణ, అనురాధ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి


**యాదాద్రి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు**
**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,కార్యదర్శి మాధవి లత**



**భువనగిరి,మే 6(ప్రజాజ్యోతి)**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,యాదాద్రి భువనగిరి అధ్యక్షులు,జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు జూన్,14 వ,తేది రోజున నిర్వహించనున్న జాతీయ లోక్,అదాలత్ లో అత్యధిక కేసుల పరిష్కారాని కి తీసుకో వాల్సిన,చర్యలపై జిల్లాలోని న్యాయమూర్తులు,సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్,పోలీసు యంత్రాంగముతో సమావే శాన్ని నిర్వహించారు.ఈ సమావేషం లో,పాల్గొని న్యాయమూర్తి మాట్లాడుతూ జూన్ నెలలో 14వ తేది రెండవ,శనివారం రోజున జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ప్రాంగణములలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించ నున్నట్లు,ఈ లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి దాదాపు 3228 రాజీ పడదగు అన్ని క్రిమినల్ కేసులును గుర్తించి నట్లు,ఈ కేసులలో పోలీసు వారు కక్షిదారులకు నోటీసులు జారీ చేసి వారు రాజీ చేసుకోవ టానికి,అవకాశం కల్పించాలని, ఈ లోక్ అదాలత్ జూన్ 14వ తేది వరకు ప్రతీరో జు నిర్వహి స్తున్నట్లు,దీనికై ప్రి సిట్టింగ్స్ కూడా ఏర్పాటు చేయడమై నదని,అన్నా రు.ఈ ప్రి సిట్టింగ్స్ లలో మధ్యవర్తిత్వ,సలహా సంప్రదింపులు జరుపబ డుతాయని తెలిపి,అత్యధిక కేసుల పరిష్కారానికి తీసుకో వాల్సిన చర్యలపై జిల్లాలోని న్యాయవ ఞా ర్థులకు,పోలీసు వారికి తగిన సూచనలు చేసారు.తదుపరి జాతీయ లోక్ అదాలత్ ప్రచార గోడ పత్రికను,ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ,అధికార సంస్థ కార్యదర్శి వి.మాధవిలత,ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఉష్ర శీఎ.పి .పి.ఒ లు సౌజన్య, పద్మజ, చంద్రశేఖర్,అవినాష్, యాదగిరిగుట్ట ఎ.సి.పి. పి. రమేష్,ట్రాఫిక్ ఎ.సి.పి.యం. ప్రభాకర్ రెడ్డి,సర్కిల్ ఇన్స్పెక్టర్స్,కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలు ప్రచారం చేపట్టవద్దు..

**హాలియా,మే6(ప్రజా జ్యోతి)**మండలంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రచారం నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల పై కఠిన చర్యలు తీసుకుంటామని మండల విద్యా శాఖఅధికారి గుండా కృష్ణమూర్తి తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రైవేట్ పాఠశాలలు ప్రచారం చేపట్టవద్దని గత కొన్ని రోజుల క్రితం శ్రీ చైతన్య ప్రైవేటు పాఠశాలకు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ అట్టి ఆదేశాలను బేఖాతర్ చేస్తూ హాలియా పట్టణంలో మరల కరపత్రాలు పంపిణీ చేస్తున్నారని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని విషయం తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎటువంటి పనులు చేపట్టిన చట్ట విరుద్ధమని అన్నారు .తక్షణమే కట్టిన ఫ్లెక్సీలను తొలగించకుండ, కరపత్రాలతో ప్రచారం చేపట్టిన పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మంగళ వారం ఆయన ప్రకటనలో తెలిపారు.



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER :NALGONDA
Rc. No: Spl/B3/2025 Dt: .05.2025.

Sub: School Education – Complaint against unauthorized establishment of a corporate school and advertising without permission and enrolling the admissions by misleading the parents – Reg.

Ref: Complaint of Private Schools Association, Haliya, Anumula (M), Nalgonda District, Dt: Nil.

While enclosing the copy of the representation of Private Schools Association, Haliya, Anumula (M), Nalgonda District along with its enclosures, the Mandal Educational Officer, Anumula is hereby instructed to go through the content of the complaint and conduct enquiry in the matter and take necessary action as per G.O. Ms. No: 1 Edn, Dt: 01.01.1994 and amendments thereon and submit compliance report in the matter.

Encl: As Above.

District Educational Officer,
Nalgonda.

To
The Mandal Educational Officer, Anumula.
Copy to Private Schools Association, Haliya, Anumula (M), Nalgonda District.

# రానున్న స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం బరిలో నిలుస్తుంది..

**నాంపల్లి, మే,06 (ప్రజాజ్యోతి):** మంగళవారం నాడు మండల కేంద్రంలో మునుగోడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశం టీడీపీ మండల పార్టీ అధ్యక్షురాలు మోగుదాల పార్వతమ్మ అధ్యక్షతన నిర్వహిం చినారు.ఈ సమావేశానికి మండల అడ కమిటీ నిర్మాణం కొరకు ఎన్నికల అబ్జర్వర్ రాపోల్ నరసింహ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలో తెలుగుదేశం పార్టీ పోటీలో ఉంటుందన్నారు. అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయా లని, పార్టీ బలో ఎతం దిశగా ముందుకెళ్లాలని, గ్రామాలలో కమిటీలు ఏర్పాటు చేసుకొని పార్టీ ముందుకు తీసుకెళ్లాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షులు మేకల యాదగిరి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మంగి మహేష్, తెలుగు యువత మండల అధ్యక్షులు దానబోయిన నరేష్, ఎద్దుల రాములు, ప్రకాష్, శేఖర్, చిత్ర యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలి

**- ప్రిన్సిపల్ నిర్మల వెల్లడి**

**నిడమనూరు, మే 06(ప్రజాజ్యోతి):** నిడమనూరు మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల అయింది. కళాశాలలో ఎంపీసీ, బైపిసి ,ఎంఈసి ,సిఇసి గ్రూపులలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ బి నిర్మల తెలిపారు. ఒక్కొక్క గ్రూప్ కి 40 సీట్లు చొప్పున ఉన్నాయని ఆన్ లైన్ లో దరఖాస్తులు మే 5 – 20వ తేదీ వరకు చేసుకోవాలన్నారు.. Http: 183.82. 97/mstg ఆన్ లైన్ వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థుల ఎంపిక ఎస్ఎస్ సి మెరిట్ ఆధారంగా ప్రభుత్వ రిజర్వేషన్ ప్రక్రియ ఆధారంగా జరుగుతుందన్నారు.నీట్ ,ఎంసెట్ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు,నిపుణులచే కెరియర్ గైడెన్స్ కౌన్సిలింగ్ స్కాలర్షిప్, ల్యాభులు, క్రీడలు, సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ తదితర ఎన్నో రకాల సాహిత్య కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఈ సౌకర్యాన్ని పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు అందరూ వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ నిర్మల కోరారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఉబ్బు వెంకటయ్య



**చౌటుప్పల్, మే 6 ( ప్రజా జ్యోతి ) :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. పెద్ద కొండూరు,మసీద్ గూడెం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన సందర్శి ం చించ్గారు.రైతుల తో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు .కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, డైరెక్టర్లు కాట పల్లి నవీన్ గౌడ్,ఎండి గౌస్ ఖాన్,బోయ వెంకట్,పబ్బు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# మందులతో పాటు పౌష్టికాహారం తీసుకుంటే వేగంగా కోలుకుంటారు

**అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రంజిత్ కుమార్**
**క్షయ వ్యాధి పేషెంట్లకు నిక్షయ్, పోషకాహార కిట్ల పంపిణీ**

**అనంతగిరి, మే 6(ప్రజ జ్యోతి):** అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ మందులు వాడేవారికి ప్రభుత్వం అందజేస్తున్న పోషకాహార కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ క్రమం తప్పకుండా మందులు వాడుతూ పౌష్టికాహారం తీసుకున్నట్లయితే వేగంగా కోలుకుంటారని,పూర్తి కాలం మందులు వాడి, ఫాలో అప్ పరీక్షలు చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని కోరారు. ఈ రోజు 23 మంది టీబీ పేషెంట్స్ కి పోషకాహారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ ఇ ఓ ఉపేందర్,టి.బి నోడల్ పర్సన్ ఉమా మహేశ్వరి,హెల్త్ అసిస్టెంట్ మధు బాబు, ఏఎన్ఎం ఉమా,ఆశాలు, నిక్షయ్ పాల్గొన్నారు.

# పేద విద్యార్థినికి అరుదైన గౌరవం

**శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభినందనలు తెలిపారు**



**మునుగోడు : మే 6( ప్రజా జ్యోతి )**ప్రభుత్వ గురుకుల కళాశాలలో చదివి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థి ని రాజ గోపాల్ రెడ్డిరాష్ట్రవ్యాప్తంగా జరిగిన మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ పరీక్షలో రాష్ట్రస్థాయి రెండవ ర్యాంకు సాధించిన మునుగోడు పట్టణానికి చెందిన జర్నలిస్టు దుబ్బ విజయభాస్కర్,రాదల కుమారుడు దుబ్బ సాయి శ్రీ వర్షిత్ ను హైదరాబాదులోని తన నివాసంలో సన్మానించి అభినందనలు తెలిపిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి,పై చదువుల కొరకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా నిర్మొహమాటంగా అడగమని విద్యార్థికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్వాయి జితేందర్ రెడ్డి, ఎండి అన్వర్, పందుల నరసింహ,దుబ్బ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# సినీ నటుడు విజయ్ దేవరకొండను వెంటనే అరెస్టు చేయాలి

### గిరిజన శక్తి నియోజకవర్గ అధ్యక్షుడు గుగులోతు అంజి నాయక్

**గరిడేపల్లి,మే 06(ప్రజా జ్యోతి):** సినీ నటుడు విజయ్ దేవరకొండను వెంటనే అరెస్టు చేయాలని గిరిజన శక్తి నియోజకవర్గ అధ్యక్షుడు గుగులోతు అంజి నాయక్ డిమాండ్ చేశారు.రెట్రో సినిమా ఆడియో విడుదల కార్యక్రమానికి హాజరైన సినీ నటుడు విజయ్ దేవరకొండ గిరిజనుల గురించి 500 సంవత్సరాల క్రితం వారు బుద్ధి లేకుండా మినిమం కామన్ సెన్స్ లేకుండా కొట్టుకున్నారని వ్యాఖ్యానించారు.మా జాతి బిడ్డలు పాకిస్తాన్ ఉగ్రవాదులలో పోల్చి గిరిజనులను మనోభావాలను కించపరిచే విధంగా మాట్లాడడం పట్ల తెలంగాణ గిరిజన శక్తి తీవ్రంగా ఖండిస్తుందని అతనిపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని అన్నారు.



# బి ఎస్ పి నాయకుల సమీక్ష సమావేశం



**చండూర్ మే 6 (ప్రజా జ్యోతి ):** రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం మంగళవారం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు తగరం సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గం సమీక్ష సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు నల్గొండ జిల్లా ఈసీ మెంబర్ పుదరి నరసింహ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి ఏర్పుల అర్జున్, నేరెళ్ల ప్రభుదాస్, జనరల్ సెక్రెటరీ బుష్పాక మాణిక్యం, నియోజకవర్గ సీనియర్ నాయకులు అన్నిపాక శంకర్, బివిఎఫ్ జిల్లా కన్వీనర్ సామ్రాట్ కిరణ్ పాల్గొన్నారు.

# తాడిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి తీవ్రగాయాలు.



**మునగాల, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి):-**కళ్ళు గీసేందుకు తాడిచెట్టు ఎక్కిన గీత కార్మికుడు ప్రమాదవశాత్తు తాడి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలు అయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, మండల పరిధిలోని నారాయణ గూడెం గ్రామంలో గత ఆదివారం సాయంత్రం గ్రామానికి చెందిన కాసాని వెంకటేశ్వర్లు అనే గీత కార్మికుడు గ్రామ సమీపంలోని తాడిచెట్టు ఎక్కి కల్లుగీస్తుండగా ప్రమాదవశాత్తు మొకు తెగిపోయి చెట్టు పైనుండి కింద పడిన సంఘటనలో గీత కార్మికుడు వెంకటేశ్వర్లుకు కుడికాలు విరిగిపోగా, తలకు మరియు ఇతర శరీర భాగంలో తీవ్రమైన గాయాలయ్యాయి, వెంటనే చుట్టుపక్కల ఉన్న స్థానికులు స్పందించి ఆటోలో హుటాహుటిన వెంకటేశ్వర్లను కోదాడ వైద్యశాలకు తరలించగా, మెరుగైన వైద్యం కోసం కోదాడ నుండి హైదరాబాదుకు తరలించడం జరిగింది, నిరుపేద కుటుంబానికి చెందిన వెంకటేశ్వర్లు ప్రతిరోజు గీత వృత్తిని నమ్ముకుని కళ్ళు గీస్తూ ముంజలు కొట్టి అమ్ముతూ వచ్చిన ఆదాయంతో తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని స్థానికులు తెలిపారు, ఎలాంటి ఆస్తిపాస్తులు భూములు లేక గీత వృత్తిని నమ్ముకొని కుటుంబాన్ని పోషించుకుంటున్న వెంకటేశ్వర్లు కు మెరుగైన వైద్య సహాయం అందించేందుకు మరియు తన కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం మరియు స్థానిక అధికారులు మానవత్వంతో తోడ్పాటు అందించాలని గ్రామానికి చెందిన పలువురు కోరుతున్నారు.

# దాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ - దోటి నారాయణ



**చండూర్ మే 6 (ప్రజా జ్యోతి):** చండూరు మండల పరిధిలోని గుండ్రపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలలో దాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. ప్రభుత్వం సన్న రకాలకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తూ రైతులకు అండగా నిలుస్తుందాన్నారు. నిర్వాహకులు త్వరితగతిన దాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలనీ కోరారు. అదేవిదంగా కొనుగోళ్లు చేసిన దాన్యాన్ని మిల్లులకు తరలించాలని సూచించారు. అంతకు ముందు ఆయన రైతులతో మాట్లాడి ప్రధాన సమస్య అయినా ధాన్యం తరలించుటకు అవసరమైన లారీలను గుర్తించి తక్షణమే ఆయన స్పందించి, వెంటనే అధికారులతో మాట్లాడి రెండు రోజుల్లో ధాన్యాన్ని తరలించాలని అధికారులకు సూచించారు . అవసరమైన లారీలను కొనుగోలు చేసిన ధాన్యం ను మిల్లులకు తరలించటానికి 60 లారీలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రములో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం, చండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, చండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి నరసింహ, చండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నలపరాజు రామలింగయ్య, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా ఉపాధ్యక్షుడు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్, ఏఐఎస్ఎఫ్ చండూరు మండల కార్యదర్శి కురుపాటి పరమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాసాల పాండురంగారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు భూతరాజు యాదయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తీగల చంద్రశేఖర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు వందనపు నరేందర్ మరియు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కురుపాటి శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలవర్తి శ్రీను, కాంగ్రెస్ నాయకులు కట్కూరి వెంకట్ రెడ్డి, కురుపాటి కిరణ్, గ్రామ రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రమ శక్తి అవార్డు గ్రహీత నాగయ్యను సన్మానించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ,మే 06,( ప్రజా జ్యోతి ):** పట్టణంలోని స్థానిక క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఇటీవల తెలంగాణ ప్రభుత్వం చే శ్రమశక్తి అవార్డు అందుకున్న కుక్కడం గ్రామానికి చెందిన నూకపంగ నాగయ్యను ఎమ్మెల్యే బి ఎల్ అర్ శాలువా కప్పి అభినందించారు. మే ఒకటో తారీఖున హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ ప్రభుత్వం చేత శ్రమశక్తి అవార్డును నాగయ్య అందుకున్నాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కార్మికులకు యాజమాన్యాలకు వారధిగా నిలుస్తూ కార్మికుల పక్షాన పోరాటం చేస్తూ చిత్తశుద్ధితో పనిచేయాలని నాగయ్య ను కోరారు. నాగయ్య మాట్లాడుతూ తనకు శ్రమశక్తి అవార్డు రావడం ఆనందంగా ఉందని తనపై బాధ్యతను మరింతగా పెంచిందని అన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడు సామా వెంకన్న, ఎన్ఎస్పి యూనియన్ నాయకులు పరిక వెంకటేశ్వర్లు, రాములు, ఆంజనేయులు, మిర్యాలగూడ నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు ఒంటెపాక విక్రం, ఎఫ్ సి ఐ యూనియన్ నాయకులు పాండు నాయక్, మాడుగులపల్లి మండల అధ్యక్షుడు షేక్ అఫ్జల్, ఉత్తమ ఫోటోగ్రఫీ నంది అవార్డు గ్రహీత బొంగరాల శ్రీనివాస్, విశాఖ ఇండస్ట్రీ ఐఎన్టియుసి నాయకులు కృష్ణారెడ్డి, కందుల శ్రీనివాస్, మిర్యాలగూడ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ, గ్రామాన, రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమం



**మనగాల ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి):-**ఏఐసీసీ అత్యంత ప్రతిష్టాత్మకంగా, తీసుకున్న జై బాపు-జై భీమ్ - జై సంవిధాన్ కార్యాక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు కోదాడ శాసనసభ్యురాలు, పద్మావతి రెడ్డి ఆదేశాలతో, మండలంలోని, ఈదులవాగు తండా, నేలమర్రి, వెంకట్రామపురం, తాడువాయి, గణపవరం, తిమ్మారెడ్డి గూడెం గ్రామాలలో, మండల పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి , సారధ్యంలో, గ్రామ, గ్రామాన, రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు , బుచ్చిపాపయ్య, మార్కెట్ డైరెక్టర్ కోటయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్, జిల్లా అధికార ప్రతినిధి బసవయ్య, వేనేపల్లి వీరబాబు, మండల ఉపాధ్యక్షులు సామేలు, మట్టయ్య, మండల ప్రధాన కార్యదర్శి, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు మరియు పనస విజయ్,వివిధ గ్రామశాఖ అధ్యక్షులు ఈధారావు, నాగరాజు, సతీష్ రెడ్డి, శంకర్, సైదులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయి, మరియు వివిధ గ్రామాల ప్రజలు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ భారతీయులను వెంటనే బహిష్కరించాలి

**మునగాల ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి):-**భారత దేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ భారతీయులను వెంటనే బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండలంలోని కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షుడు నాగేశ్వరావు ఆధ్వర్యంలో తహసిల్దార్ వినతి పత్రం అందజేసి మాట్లాడారు. పాకిస్తాన్ ఐ ఎస్ ఐ ఉగ్రవాదాన్ని పోషిస్తున్న పహల్గ ప్రాంతంలో అమాయకపు ప్రజలను ప్రాణాల్ని బలికొన్నారు మునగాల మండలంలో ఇలాంటి వ్యక్తులు ఎక్కడైనా ఉంటే తక్షణమే బహిష్కరించాలి ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నాగేశ్వరావు, సీనియర్ నాయకులు కృష్ణ ప్రసాద్, బిజెపి నాయకులు పనస రమేష్, బి. కపిల్ రెడ్డి, ఎస్.కె సైదా , సిహెచ్. గోవింద చారి పాల్గొన్నారు



# రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొంటాం

**వారం రోజుల్లో జిల్లాలో ధాన్యం కొనుగోలును పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నం**

**కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుకూలంగా ఉంటే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**గుర్రంపోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ**





**నల్గొండ మే 06(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. రబీ ధాన్యం కొనుగోలు లో భాగంగా ఇప్పటివరకు నల్గొండ జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, నిజామాబాద్ తర్వాత అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేసిన జిల్లాలలో నల్గొండ రెండవదని తెలిపారు. వర్షం వచ్చినప్పటికి రైతులు ఎలాంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, వారం రోజుల్లో జిల్లాలో ధాన్యం కొనుగోలును పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, గుర్రంపోడు మండలం కొప్పోలు, గుర్రంపోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ లారీల సమస్య ఉత్పన్నమైందని తెలుసుకొని తక్షణమే ఈ రెండు కేంద్రాలకు వెళ్లి సమస్య పై అక్కడి రైతులు, స్థానికులతో మాట్లాడారు. లారీల సమస్య లేకుండా లారీలను ఎప్పటికప్పుడు పంపించే ఏర్పాటు చేస్తామని అన్నారు. ఒకే మిల్లుకు నాలుగైదు లారీలు పంపించకుండా ఆ పరిధిలో ఉన్న అన్ని మిల్లులకు ఒక్కో లారీ పంపించాలని, అప్పుడే ధాన్యాన్ని వెంట వెంటనే దించుకోవడం కొనుగోలు కేంద్రాల నుండి పంపించడం సులభం అవుతుందని, లేదంటే ఒకే మిల్లుకు పంపించినట్లయితే దిగుమతి చేసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు. ఒకవేళ కేటాయించిన లారీలు సరిపోకపోతే అదనంగా స్థానికంగా లారీలను ఏర్పాటు చేయాలని తహసిల్దార్ శ్రీనివాసులు ఆమె ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుకూలంగా ఉంటే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని చెప్పారు. ఎట్టి పరిస్థితులలో ట్రాన్స్పోర్ట్ సమస్య, మిల్లర్ల సమస్య రాకూడదని ఆదేశించారు. దాన్యం కొనుగోలులో ఇబ్బంది కాకుండా ఎప్పటికప్పుడు ప్రతిరోజు టెలికాన్ఫరెన్సు ద్వారా తాను సమీక్షించడమే కాకుండా, మిల్లర్లతో సమావేశాలు నిర్వహించి ధాన్యం కొనుగోలును వేగవంతం చేస్తున్నామని, ఏ మిల్లుకు ఎంత దాన్యం అవసరమో పరిశీలించి పంపించడం జరుగుతున్నదని స్పష్టం చేశారు. ఇతర ప్రాంతాల నుండి దళారీలు ధాన్యాన్ని తీసుకు వచ్చినట్లయితే వారిపై కేసులు నమోదు చేస్తున్నామని, అలాగే ఎవరైనా మిల్లర్లు కావాలని ఇబ్బందులు పెట్టినట్లయితే వారిపై చర్య తీసుకోవడానికి వెనకాడబోమని హెచ్చరిస్తున్నామని, తనతోపాటు, పౌర సరఫరాల అధికారులు, ఇన్చార్జి రెవెన్యూ ఆదనపు కలెక్టర్ ప్రతిరోజు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, రెవెన్యూ అదనపు ఇన్చార్జి కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, గుర్రంపోడ్ తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. కాగా కొప్పోలు, గుర్రంపోడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా నిర్వహిస్తుండగా, ఈ రెండు కేంద్రాలలో రికార్డుల నిర్వహణ ,తేమ అన్ని సక్రమంగా ఉండడం పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

# చికాగో అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం



**మునగాల ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి):-** అమెరికా దేశంలోని చికాగో నగరంలోని కార్మికులు అందించిన ఎర్రజెండా చేతబూని వారి స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ శాఖ కార్యదర్శి డి రవి అన్నారు. మునగాల మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో మేడే వారోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి మేడే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ గ్రామ శాఖ కార్యదర్శి ధరవత్ రవి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, గ్రామ శాఖ కార్యదర్శి ధరవత్ రవి మాట్లాడుతూ అమెరికా దేశంలోని చికాగో నగరంలో పనిగంటల తగ్గింపు కోసం కార్మికులు ఉద్యమాలను నిర్వహిస్తున్న క్రమంలో పోలీసులు ముక్కలు కాల్పులు జరపటంతో అమరులైన కార్మికులు తమనెత్తిరిమడుగుల్లో నుంచి ఎర్రజెండాను తీసి కార్మికులకు అండగా ఎర్రజెండా ఉంటుందని అన్నారు ఆనాటి నుండి నీటి వరకు చికాగో అందులో అందించిన స్ఫూర్తితో మేడే వారోత్సవాలు గ్రామ గ్రామాన వాడ వాడన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం మావోయిస్టుల పేరుతో అడువుల్లోని సంపదను దోచుకు వెళ్లడం కోసం ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక పేదలను ఆదివాసీలను మావోయిస్టులు చిత్రం హతమారుస్తూ అనేక కుట్రలు పండుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ వ్యాపార స్వలాభం కోసం కక్కుర్తి రాజకీయాలు చేస్తూ మతం పేరుతో ప్రజలను రెచ్చగొడుతూ కాలం వెల్లదీస్తుందని వారు అన్నారు. బిజెపికి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలు, ప్రజాస్వామికవాదులు వారి విధానాలను తిపికొట్టాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మేడే వారోత్సవాల్లో చాలా భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు యల్లవుల సైదులు, గ్రామ సెల్ కార్యదర్శిలు సైదా, వీరబోయిన బాలయ్య, నాయకులు యల్లవుల శివ, వట్టేపు కోటయ్య, పొన్నం బ్రహ్మం, కోటయ్య, కీట్టయ్య, వీరయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# దళారులను ఆశ్రయించవద్దు..!

**- తహసీల్దార్ సంతోష్ కిరణ్**



**మిర్యాలగూడ, మే 06,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ రెవెన్యూ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు నేరుగా అధికారులకు వివరించాలని, దళారులను ఆశ్రయించవద్దని, వారికి డబ్బులు ఇవ్వవద్దని ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన మిర్యాలగూడ తహసీల్దార్ సంతోష్ కిరణ్ కోరారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. దేవరకొండ నుంచి బదిలీపై మిర్యాలగూడకు వచ్చిన తాను నిరంతరం మండల ప్రజలకు అందుబాటు లో ఉండి రెవెన్యూపరమైన సేవలు పరిష్కరిస్తానని తెలిపారు. వారి వెంట ఆర్ఐలు రామకృష్ణ, సత్యనారాయణ ఉన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని నూతన సిఎస్ కి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్



**మిర్యాలగూడ, మే 06,( ప్రజాజ్యోతి ):** సచివాలయంలో నూతన ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమితులైన కే.రామకృష్ణారావు ని మంగళవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలిసి అభినందించినట్లు రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ చెప్పారు.అనంతరం ఫీజు బకాయిలన్నింటినీ విడుదల చేయాలని వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరా లుగా ఫీజు రియంబ ర్స్మెంట్ విడుదల చేయకపోవ డంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని అంతేకాకుండా రాష్ట్రం లో ఉన్నటువంటి కాకతీయ,తెలంగాణ, పాలమూరు,మహాత్మా గాంధీ,శాత వాహన యూనివర్సిటీలలో కళాశాల యాజమాన్యాలు పరీక్షలనుబహిష్కరించారని సకాలం లో పరీక్షలు జరగకపోతే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ నిధులన్నింటినీ విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు గోదా రవీందర్ పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ కుటుంబ సభ్యులను, మహిళా కమిషన్ సభ్యులుగా నియమించాలి.



**మునగాల, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి):-** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ కుటుంబ సభ్యులకు మహిళా కమిషనర్ సభ్యులుగా స్థానం కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోనుగోటి రంగా ప్రభుత్వాన్ని కోరారు. గతంలో ఐలమ్మ జయంతి ఉత్సవాల సందర్భంగా రవీంద్రభారతిలో జరిగిన జయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఐలమ్మ వారసురాలైన చిట్యాల శ్వేత ను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమిస్తానని హామీ ఇచ్చారని, నెలలు గడుస్తున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నేటి వరకు నెరవేర్చకపోవడం రాష్ట్ర రజకుల మనోభావాలను దెబ్బతీసే లాగా ఉన్నదని, కావున తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేతను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమించడం, తెలంగాణ ఉద్యమంలో రజాకార్లకు నిజాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి అసువులు బాసిన ఐలమ్మ కుటుంబానికి సీఎం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.

# బీజెపి మండల పార్టీ అధ్యక్షునిగా మేకల శ్రీనివాస్ నియామకం



**తుర్కపల్లి మండలం, మే 06(ప్రజా జ్యోతి )**తుర్కపల్లి మండలం బీజెపి మండల పార్టీ అధ్యక్షునిగా మేకల శ్రీనివాస్ యాదవ్ ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్షునిగా నియమించిన ందుకు జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. మండలంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఎల్లవేళలో అందుబాటులో ఉండి కార్యకర్తలతో సమన్వయంగా ఉండి పార్టీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని అన్నారు

## మోతె మండలంలో గాలి వాన బీభత్సం

### గాలి తాకిడికి లేచిపడిన రేకుల షెడ్డులు..

### ఉర్లుగొండలో కారు బైక్ ధ్వంసం...



**మోతె మే 6 (ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా మోతె మండల పరిధిలోని యేటి పరివాహక గ్రామాల్లో మంగళవారం సాయంత్రం విస్తారమైన గాలి దుమ్ముతో పాటు వర్షం బీభత్సం సృష్టించింది.. దీంతో యేటి పరివాహక ప్రాంతమైన ఉర్లుగొండ గ్రామంలో రేకుల షెడ్డులు లేచిపోవడంతో ఆ రేకులు పార్కింగ్ ప్రాంతాల్లో నిలిపిన కారు,బైకు పై పడడంతో పూర్తిగా ధ్వంసం అయ్యాయి.. జనవాస ప్రాంతం కావడంతో పలువురు ప్రాణాలతో బయటపడ్డారు..ఆ ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తడవడం,గ్రామాల్లో విద్యుత్ స్తంభించడంతో పాటు ఆపార నష్టం కలిగిన ,కారు బైక్ యజమానులకు నష్టపరిహారం అందించాలని వేడుకున్నారు...

## తూనికలు కొలతల పట్ల జాగ్రత్తగా ఉండాలి.

### జిల్లా తూనికలు కొలతల అధికారి కె.వెంకటేశ్వర్లు.



**రామన్నపేట మే 06 ప్రజా జ్యోతి.** వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసిన సందర్భంలో తూనికలు కొలతల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా తూనికలు కే వెంకటేశ్వర్లు సూచించారు. మండల కేంద్రంలోని ఐకెపి, పిఏసిఎస్, ధాన్యం కొనుగోలు కేంద్రంలోని కాంటాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారాలు తూనీకలు కొలతలలో మోసాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునేదే లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు ధ్రువీకరించని బాట్లను ,తరాజులను, తూకం యంత్రాలను వినియోగించరాదని సూచించారు .ఏదైనా వస్తువు కొనుగోలు చేసినప్పుడు తూకంలో అనుమానం ఉంటే వేరే కాంత పైన తూకం వేసుకొని సరిచూసుకోవాలని తేడాలుంటే నిలదీసి అడగాలని సూచించారు. వెంటనే సంబంధిత తూనికలు కొలతల అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కు ఘనంగా సన్మానం



**హాలియా,మే6(ప్రజా జ్యోతి)** గిరిజన ముద్దుబిడ్డ బడుగు బలహీనవర్గాల కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ను ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టే బోయిన అనిల్ కుమార్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మంగళవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం కు విచ్చేసిన శంకర్ నాయక్ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.పార్టీలో క్రమశిక్షణతో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని తెలిపారు.దానికి తానే నిదర్శనమని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అన్నారు.కార్యక్రమంలో బొడ్డుపల్లి బిక్షమయ్య,ఖమ్మం పాటి లచ్చయ్య,తూటిపల్లి లక్ష్మీనారాయణ,ఖమ్మం పాటి శ్రీను, పల్లే బోయిన బిక్షం యాదవ్,బచ్చు వెంకన్న,తూటిపల్లి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మనం సేవకుడు లా ఉండాలి :ఎమ్మెల్యే వేముల వీరేశం

### - లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

### - మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన బిఆర్ఎస్






**నకిరేకల్ మే 6 (ప్రజా జ్యోతి)** నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నకిరేకల్, కేతేపల్లి,కట్టంగూర్, నార్కెట్‌పల్లి, చిట్యాల మండలాలకు సంబంధించిన 300 లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను,543 సీఎంఆర్ఎఫ్ చెక్కులను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లబ్ధిదారులకు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కల్యాణ లక్ష్మీ దరఖాస్తు పెట్టుకోవాలంటే నాయకుల చుట్టూ తిరగాల్సి ఉండేదని నేటి ప్రజా పాలన లో ఆ అవసరం లేకుండా నేరుగా ఎమ్మార్వో ఆఫీస్ లో దరఖాస్తు పెట్టుకుంటే సరిపోతుందన్నారు.గత ప్రభుత్వం గడిచిన 10 సంవత్సరాల్లో 8 లక్షల కోట్ల అప్పులు చేసి మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిందని విమర్శించారు. అయినా కూడా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అన్నీ సరిదిద్దు కుంటూ రాష్ట్రం అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్నారని తెలిపారు.ప్రజలకు మనం సేవకుడిగా ఉండాలనేదే సీఎం రేవంత్ రెడ్డి ఆశయమని అదే విషయాన్ని మాకు చెబుతుంటారని అన్నారు.నియెజకవర్గంకి 3500 మంజూరు కావడం జరిగింది, అర్హత కలిగిన వారికే ఇండ్లు మంజూరు చేస్తామని నకిరేకల్ లో 100 పడకల ఆసుపత్రిని నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేసి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య,నకిరేకల్ మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవ్ రెడ్డి,చిట్యాల మార్కెట్ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, చిట్యాల ఎమ్మార్వో జి కృష్ణనాయక్, చిట్యాల మాజీ ఏఎంసి చైర్మన్ కాటం వెంకటేశం,వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, చిట్యాల,నార్కట్ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,బత్తుల ఉషయ్య,చిట్యాల పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, కోనేటి యాదగిరి,పల్లపు బుద్ధుడు, చెరుకుపల్లి సైదులు,నాయకులు దూదిమెట్ల సత్తయ్య, అద్దెల లింగారెడ్డి, జనగాం రవీందర్ గౌడ్, ఏర్పుల పరమేష్, సుర్కంటి సత్తిరెడ్డి, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర పోరాటాల ఫలితమే జిఓ 306

### - మినీ అంగన్వాడి టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సునీత, జయలక్ష్మి



**మిర్యాలగూడ,మే 06,( ప్రజాజ్యోతి ):-** సిఐటీయు నిరంతర పోరాటాల ఫలితమే జిఓ 306 విడుదల అని అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.సునీత, ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి , ఉపాధ్యక్షురాలు సాంబమ్మ లు అన్నారు. మంగళవారం స్థానికంగా మాట్లాడుతూ మినీ అంగన్వాడీ టీచర్స్ ను మెయిన్ అంగన్వాడీ టీచర్స్ గా అప్ గ్రేడ్ చేయాలని రాష్ట్ర మంత్రులు, అధికారులు, ఎంపీలు,ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు సమర్పించి సిఐటియు ఆధ్వర్యంలో నిరంతరం చేసిన పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం మినీ అంగన్వాడీ టీచర్స్ ను మెయిన్ అంగన్వాడీ టీచర్స్ గా అప్ గ్రేడ్ చేస్తూ 306 జీఓను విడుదల చేసిందన్నారు. పోరాడి విజయం సాధించిన 4 వేల మంది మినీ అంగన్వాడీ టీచర్లకు అభినందనలు, అండగా నిలబడ్డ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. జిఓలో 12 నెలల పెండింగ్ వేతన బకాయిలపైన రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదనీ తక్షణమే స్పష్టత ఇవ్వాలన్నారు. 12 నెలల పెండింగ్ వేతన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని, పెండింగ్ వేతనాలకు సరిపడ బడ్జెట్ ను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు బొందు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలి

### _ఆర్డీవో వి. శ్రీనివాసులు



**గరిడేపల్లి,మే 06(ప్రజా జ్యోతి):** రెవెన్యూ సదస్సుల ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్ నగర్ ఆర్డీఓ వి.శ్రీనివాసులు అన్నారు భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను విధితమే ఇందులో భాగంగా హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి,కాల్వపల్లి రెవెన్యు గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టం అమలులో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతుల నుండి వారి గ్రామాల వారిగా రెవిన్యూ సదస్సులను త్వరగా పూర్తిచేసేందుకే రెండు టీంలను ఏర్పాటు చేశామన్నారు.భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని రెవిన్యూ అధికారులకు తమ దరఖాస్తులు అందిస్తే నూతన చట్టం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా స్వీకరించబడతాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.కాగా గడ్డిపల్లి లో 61,కాల్వపల్లి లో 50 దరఖాస్తులు వచ్చాయని ఇందులో ఎక్కువగా సాదా బైనామాలు,మిస్సింగ్ సర్వే నెంబర్ల మీద వచ్చాయని గరిడేపల్లి మండల తహసీల్దార్ బండ కవిత అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎఓ ఎన్.రాజేందర్ రెడ్డి, చిలుకూరు,అనంతగిరి మండల తహసీల్దార్లు ధ్రువ కుమార్,హిమబిందు,మండల గిర్దావర్లు రాంబాబు,ప్రవీణ్, సీనియర్ అసిస్టెంట్ తబ్రెజ్, జూనియర్ అసిస్టెంట్ జాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు రసాయనాలు తక్కువ వాడాలి

**నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలి**

**ఆధునిక పద్ధతులు పాటించాలి**

**అధిక దిగుబడును సాధించాలి**

**రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచనలు**



**సంస్థాన్ నారాయణపురం, మే 06, (ప్రజాజ్యోతి)** : తక్కువ రసాయనాలు ఎరువులను వాడి ఎక్కువ దిగుబడులు సాధించాలని పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. సంస్థ నారాయణపురం మండలం సర్వేలు గ్రామంలో మంగళవారం "రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు" కార్యక్రమం జరిగింది. సందర్భంగా పలువురు శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులు సూచనలు తీసుకొని పంటలు పండించాలన్నారు. తక్కువ నీటిని వినియోగించాలనీ పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలన్నారు. ఎప్పటికప్పుడు రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకోవాలన్నారు. నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులపై ఉందని తెలిపారు. అధిక రసాయనాల వల్ల వచ్చే పంటలతో మనుషుల ఆరోగ్యం దెబ్బతింటుందనీ వివరించారు. స్థానిక వ్యవసాయ అధికారిని వర్షిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎం కృష్ణ, సాయం మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, గుజ్జ సింగిల్విండో చైర్మన్ దోద యాదిరెడ్డి, పలువురు రైతులు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి: డి ఎస్ పి శివరాం రెడ్డి



**నార్కట్ పల్లి మే 06(ప్రజా జ్యోతి)** నార్కట్ పల్లి మండలంలోని ఏపీ లింగోటం గ్రామములో విద్యార్థులు, యువతి యువకుల సౌకర్యార్థం క్లీన్ హెూమ్ గ్రీన్ హెూమ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ అదిమల్ల మణిరాజు ఆధ్వర్యంలో దాతల సహకారముతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని నల్లగొండ డిఎస్పి కొలను శివరాం రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని క్రీడలతో శారీరక, మానసిక రుగ్మతలు మెరుగవుతాయని, క్రీడల్లో ఉన్నతంగా రాణించి భవిష్యత్తులో పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. శిక్షణ శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసిన అదిమల్ల మణిరాజుని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం శిక్షణ శిబిరంలో క్రీడా సామాగ్రిని అందించిన నరసింహారెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని విద్యార్థులందరు ఈ వేసవి సెలవుల కాలాన్ని సద్వినియోగం చేసుకోవడం కోసం క్రీడలలో రాణించడానికి ఈ శిక్షణ శిబిరాన్ని చేయడం జరిగిందని విద్యార్థులు యువత శిబిరాన్ని ఉపయోగించుకొని క్రీడల్లో ఉన్నతంగా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి ఎస్ఐ డి.క్రాంతి కుమార్, పాఠశాల హెచ్. ఎం మల్లేపల్లి కాశయ్య, కేశరాజుపల్లి హెచ్.ఎం జయ రాములు, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ విమల, జిల్లా మాల మహానాడు అధ్యక్షులు చింతమల లింగమయ్య, మండల పిఆర్టియు అధ్యక్షులు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సామ రామచంద్రారెడ్డి, నకిరేకల్ నియోజకవర్గం బాలల హక్కుల కన్వీనర్ వస్తుప్పల చంద్రయ్య, పంచాయతీ సెక్రెటరీ సైదిరెడ్డి, బొజ్జ అంజయ్య, పాఠశాల ఉపాధ్యాయులు ఏశమల్ల సత్యనారాయణ, రాపోలు సత్యనారాయణ, దేవులపల్లి భాస్కర్, మహమ్మద్ ఆరీఫ్, కరాటే మాస్టర్ ఆంజనేయులు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి జెండా ఆవిష్కరణ

**చిట్యాల మే 06 (ప్రజా జ్యోతి)** చిట్యాల మండల కేంద్రంలో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 327 ఐ ఎన్ టి యు సి జెండాని టీజీఎస్ పి డిసిఎల్ అధ్యక్షులు సురేష్ కుమార్ ఆవిష్కరించి మాట్లాడారు. విద్యుత్ కార్మికులు ఆర్టిజన్లు మరియు స్పాట్ బిల్డింగ్ వర్కర్స్ మరియు ప్రైవేట్ కలెక్షన్ ఏజెంట్లు, విద్యుత్ శాఖలో వివిధ రకాలుగా పనిచేస్తున్న వారందరికీ ప్రజా ప్రభుత్వంలో తగు న్యాయం జరిగే విధంగా చేస్తామని ప్రతి ఒక్కరూ యూనియన్ బలోపేతం కోసం కృషి చేసి సభ్యులను పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అమర్ కుమార్ రెడ్డి, నల్గొండ డివిజన్ అధ్యక్షులు కోమటిరెడ్డి సమ్మిరెడ్డి ,కార్యదర్శిగాండు, శంకరయ్య, రాజేశ్వరరావు, రామ్మూర్తి, వరప్రసాద్, నర్సిరెడ్డి, తిరుమలేష్, వెంకటేశ్వర్లు, నరసింహ, శ్రీనివాసు లు, బిక్షం, వెంకన్న, సంజీవ, యోగానందం, సురేష్ బాబు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పహల్గాంపై ప్రతీకారానికి నిరీక్షణ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన 'మన్ కి బాత్' ప్రసంగం (ఏప్రిల్ 27)లో ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రవాద దాడి, దాని అనంతర పరిణామాల గురించి ప్రముఖంగా ప్రస్తావించారు. ఆయన ఇలా అన్నారు: 'మీతో నా మనసులోని మాట పంచుకుంటున్న వేళ నా హృదయం తీవ్ర వేదనతో నిండి ఉంది. పహల్గాంలో ఉగ్రదాడి ప్రతి భారతీయుని హృదయాన్ని గాయపరిచింది. బాధితుల కుటుంబాల పట్ల ప్రతి భారతీయుడూ తీవ్ర సానుభూతి వ్యక్తం చేస్తున్నాడు. ఏ రాష్ట్రానికి చెందినవారైనా, ఏ భాష మాట్లాడేవారైనా ఆ ఉగ్రదాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారి బాధను అనుభవిస్తున్నారు. ఆ ఉగ్రదాడి చిత్రాలను చూస్తుంటే ప్రతి భారతీయుని రక్తం మరిగిపోతోంది'. నూట నలభై కోట్లకు పైగా భారతీయుల మనోభావాలను ప్రధానమంత్రి వ్యక్తం చేశారు. దేశ సమైక్యత, సమస్త భారత ప్రజల సంఘీభావం, దృఢసంకల్పం ఉగ్రవాదంపై పోరులో అతి పెద్ద బలం అని ఆయన అన్నారు. ఒక జాతిగా భారత్ తన సంకల్ప బలాన్ని నిరూపిస్తుందని ఆయన వాగ్దానం చేశారు. ప్రధానమంత్రి దృఢ నిశ్చయాన్ని నేను హర్షిస్తున్నాను. ఆయన ఉత్తేజకర మాటలు కేవలం మాటలుగా మిగిలిపోవని ఆశిస్తున్నాను. ప్రధానమంత్రి తన ప్రసంగంలో చెప్పినవన్నీ యథార్థాలు కావేమో?! పహల్గాం దాడికి ముందు కశ్మీర్‌లోని పరిస్థితుల గురించి ఆయన ఇలా చెప్పారు: 'కశ్మీర్‌లో మళ్లీ ప్రశాంత పరిస్థితులు నెలకొంటున్నాయి. పాఠశాలలు, కళాశాలలు సరికొత్త విద్యావాతావరణంతో మళ్లీ కళకళలాడుతున్నాయి. నిర్మాణ రంగ కార్యకలాపాలు మునుపెన్నడూ లేని విధంగా వేగం పుంజుకున్నాయి. ప్రజాస్వామ్యం మరింతగా శక్తిమంతమవుతోంది. పర్యాటకులు వెల్లువెత్తుతున్నారు. ప్రజల ఆదాయాలు గణనీయంగా పెరుగుతున్నాయి. యువత ఉపాధికి కొత్త అవకాశాలను సృష్టించడం జరుగుతోంది..' అందరూ ఆయనతో ఏకీభవించడం కష్టం. అంతెందుకు, మోదీయే తన మాటలపై ప్రగాఢంగా ఆలోచించుకుంటే తాను చెప్పినవి అతిశయోక్తులు అని తప్పక భావిస్తారు!

**మరింత వివరంగా చూద్దాం:**

కశ్మీర్‌లో శాంతి ఒక సుదూర లక్ష్యంగా ఉన్నది. ఏప్రిల్ 24, 2025న జరిగిన అఖిలపక్ష సమావేశంలో హెూం మంత్రిత్వ శాఖ అధికారులు నివేదించిన వివరాల ప్రకారం జూన్ 2014 నుంచి మే 2024 మధ్య కాలంలో 1643 ఉగ్రవాద సంఘటనలు సంభవించాయి. 1925 చొరబాటు ప్రయత్నాలు జరిగాయి, వాటిలో 726 ప్రయత్నాలు సఫలమయ్యాయిబీ ఉగ్ర దాడుల్లో 576 మంది భద్రతా దళ సిబ్బంది మరణించారు. పాఠశాలలు విద్యావాతావరణంతో కళకళలాడడం లేదు. విద్యారంగ పరిస్థితులపై ప్రథమ్ అనే ఎన్జీఓ ఏటా ప్రచురించే ప్రామాణిక నివేదిక ప్రకారం కశ్మీర్‌లో 2018 అనంతరం ప్రాథమిక పాఠశాలల్లో చేరే వారి సంఖ్య తగ్గిపోయింది. ఉన్నత పాఠశాల బాలల్లో ఏడవ తరగతి వాచకాలు తప్పుల్లేకుండా చదివే బాలల శాతం చాలా తక్కువగా ఉంది. ప్రజాస్వామ్యం మరింతగా శక్తిమంతమవుతుందన్న వాదనను గట్టిగా సవాల్ చేయవలసివుంది. జమ్మూ%-% కశ్మీర్‌ను ఒక కేంద్రపాలిత ప్రాంతంగా కుదించివేసిన అనంతరం ప్రజాస్వామ్యం బాగా క్షీణించిపోయింది. జమ్మూ %-%కశ్మీర్ ఇప్పుడు ఒక అర్ధ ప్రజాస్వామిక వ్యవస్థ మాత్రమే. ఎందుకని? కేంద్రం నియమించిన లెఫ్టినెంట్ గవర్నర్ విస్తృత అధికారాలు చెలాయిస్తుండగా ప్రజలు ఎన్నుకున్న మంత్రి మండలికి, ప్రజాప్రతినిధులకు కనీస అధికారాలనూ నిరాకరిస్తున్నారు! కశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని రద్దు చేయడం (అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరిస్తామన్న హామీ హామీగానే ఉండిపోయింది) తమను అవమానించడమేనని కశ్మీరీలు భావిస్తున్నారు. ఆ అగౌరవం ఇంకా కొనసాగుతుం డడం పట్ల వారు అమితంగా మనస్తాపం చెందుతున్నారు. మాటల్లో చెప్పలేనంతగా బాధపడుతున్నారు. జమ్మూ% లో నిరుద్యోగిత అధికారిక గణాంకాల ప్రకారమే 6.1 శాతంగా ఉన్నది. తలసరి ఆదాయం కూడా జాతీయ సగటు తలసరి ఆదాయం కంటే తక్కువ. అయితే కశ్మీర్‌కు వస్తున్న పర్యాటకుల సంఖ్య బాగా పెరుగుతోందన్న వాదన వాస్తవమే. అయితే ఉగ్రవాద దాడితో పర్యాటకుల వెల్లువ నిలిచిపోయింది. సామాన్య కశ్మీరీల ప్రయోజనాలకు తీవ్ర భంగం వాటిల్లింది. పహల్గాంలో ఉగ్రవాద దాడి చోటుచేసుకున్న వెనువెంటనే ఆసేతు హిమాచలం అన్ని వర్గాల ప్రజలు తమంతటతామే అంతర్ ప్రేరణతో ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు. మోదీ ప్రభుత్వం ఎటువంటి చర్య చేపట్టినా తాము సంపూర్ణంగా మద్దతునిస్తామని కాంగ్రెస్, ఇతర రాజకీయ పక్షాలు స్పష్టంగా ప్రకటించాయి. ఆ సంఘీభావం ఇప్పుడు అంత దృఢంగా లేనట్టు కనిపిస్తోందంటే అందుకు ప్రభుత్వాన్నే తప్పుపట్టవలసి ఉంది. ఇందుకు చాలా కారణాలు ఉన్నాయి. పహల్గాం దాడిపై ప్రభుత్వం దిగ్భ్రాంతి వ్యక్తం చేసిందేగానీ ప్రగాఢ పశ్చాత్తాపం వ్యక్తం చేయలేదు. ప్రభుత్వంలో బాధ్యతాయుత స్థానాలలో ఉన్నవారెవరూ భద్రతా ఏర్పాట్లలో తీవ్ర లొసుగులు లోపాలు ఉన్న వాస్తవాన్ని అంగీకరించలేదు. సౌదీ అరేబియాలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన అధికారిక పర్యటనను మధ్యలోనే ముగించుకుని స్వదేశానికి తిరిగివచ్చారుగానీ వెన్వెంటనే పహల్గాంను గానీ శ్రీనగర్‌నుగానీ సందర్శించలేదు. కేంద్రం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. అయితే ప్రధానమంత్రి ఆ సమావేశానికి హాజరు కాకుండా ఒక ర్యాలీలో పాల్గొనేందుకు పాట్నా వెళ్లారు. పహల్గాంపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పట్ల తదాది పార్టీలు, వ్యక్తులు భిన్న వైఖరులతో ప్రతిస్పందిస్తున్నారు. 'పహల్గాం విషాదాన్ని తన రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకునేందుకు భారతీయ జనతా పార్టీ తన అధికారిక, పరోక్ష సామాజిక మాధ్యమ వేదికల ద్వారా ప్రయత్నిస్తోందని, ఐక్యత, సంఘీభావం అవసరమైన సమయంలో విభేదాలను రెచ్చగొట్టడం ద్వారా ప్రజల్లో విభజనలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని' కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం దుయ్యబట్టింది. ఆ తీర్మానం ఇంకా ఇలా పేర్కొంది: 'పహల్గాంలో భద్రతా ఏర్పాట్లను ఛేదించి ఉగ్రవాదులు తమ ఘాతుకానికి పాల్పడడానికి గూఢచార వర్గాల వైఫల్యమే ప్రధాన కారణమని భావించక తప్పదు.